Regd. No. H. 18.

ఏడి|పతి 30 పైసలు

శు|కవారం 5-5-72

బదరీ, కాశ్మీరు, కాశీ ఢిల్లీ, ఆగ్రా, బొంబాయిలతో సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర 40 రోజులు (25-5-72 నుండి) రూ 500 లు. 2 పూటల భోజన, కాఫీ టిఫిన్లు రాత్రి పూళ్ళగో సిరగని అన్నంతోసహా.

అన్నపూర్ణా అండ్ జగద్గురు శంకర యాత్రాసంస్థ,

పద్మా కాఫీవర్క్సు,

టౌనుహాలు ఎదుట - నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 44 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 18

7-5-72 ఆదివారంనుండి

నెల్లూరు శ్రీ లీలామహల్ లో

ఉదయం ఆటతో ప్రారంభం

"LOST FLIGHT"

"లాస్ట్ ఫ్లైట్"

12-5-72 నుండి

"మంచిరోజులు వచ్చాయి"

(తెలుగు చిత్రం)

# నల్గురు నగ్జలైట్లకు ఉరిశిక్ష!

## 4 గురికి జీవితఖైదు; 9 మందికి తేలిక శిక్షలు

## 24 మందిమీద కేసు త్రోసివేత : తాళ్ళపాళెం కేసులో తీర్పు

నెల్లూరు జిల్లాలో నగ్జలైట్లు గావించిన మొట్టమొదటిహత్య — కావలి తాలూకా తాళ్ళపాళెం గ్రామవాసి శ్రీ పుచ్చలపల్లి వెంకటరామరెడ్డి హత్య.-ఈనేరంలో నలుగురికి ఉరిశిక్ష, నలుగురికి జీవితఖైదు, మరో 9 మందికి 4 మొదలు 5 సంవత్సరాల వరకు తేలిక శిక్షలు విధిస్తూ, 24 మంది మీద కేసు త్రోసివేస్తూ నెల్లూరు ఫస్ట్ అడిషనల్ జిల్లా సెషన్సుజడ్జి శ్రీ అష్టమల్లా సిద్దికి 2 తేది తీర్పు చెప్పారు.

ఉరిశిక్ష విధించబడిన నలుగురు:

జంతా రమణారెడ్డి (కోవూరు)
గడ్డం కోటారెడ్డి (కావలి)
షేక్ కాలేషా (కావలి)
మూశలపాటి శంకరరెడ్డి (కొత్తూరు)

జీవితఖైదువిధించబడిన నలుగురు.

పులి శ్రీనివాసులు (పార్లపల్లి)
వల్లంరెడ్డి నారాయణరెడ్డి (నెల్లూరు)
మార్తాల పుల్లారెడ్డి (కొత్తూరు)
నేతగాని రాగయ్య (తాళ్ళపాళెం)

4. 5 సంవత్సరాలు శిక్ష విధించబడిన తొమ్మిదిమంది—

మేడా నరసింహారావు (కందుకూరు)
ముప్పాళా కోటయ్య (పెదదేపి)
నక్కా శ్రీరామారావు (కావలి)
వన్నెం ఆదిశేషయ్య (పాటూరు)
ప్రళయకావేరి నరసింహం (చెన్నాయపాళెం)
నాటూరు రాములు (తాళ్ళపాళెం)
షేక్ ఆదంసాహెబు (అముదాలదిన్నె)
పాతపాటి వెంకటకృష్ణారెడ్డి (కొత్తూరు)
పాతపాటి యానాదిరెడ్డి. (కొత్తూరు)

దామా చెంచయ్య, ముప్పరాజు చెంచయ్య, పురంధర్, బోడి హనుమంతరావు, ఈదుల వెంకయ్య, తిన్నలూరు వెంకటప్పయ్య, వరకు ఆనందం, గంగవరపు సుబ్బారెడ్డి, మరి 16మంది హరిజనులు— అంటే మొత్తం 24 మందిమీద కేసు త్రోసివేయబడింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ సాక్షులుగా 62మంది విచారించబడినారు. 20-3-72 నుండి 25-4-72 వరకు విచారణ జరిగింది. విచారణ జరిగిన ప్రతిరోజూ సినాదాలతో, పాటలతో, వాగ్వివాదాలతో, రచ్చలు రావిడ్డిగా వుండినదికోర్టు. జంతా రమణారెడ్డి, దామాచెంచయ్యలు ఎవరు నిజార్పయిన కమ్యూనిస్టు అనే విషయంలో పెద్ద పెద్దగా అరచుకోవడంకూడా జరిగిందట.

ఇంతమంది ముద్దాయిలు ఒక్కసారి సెషన్సులో విచారించబడటమేకాకుండా, ఒక్కసారి నల్గురికి ఉరిశిక్ష విధించబడడం కూడా నెల్లూరు చరిత్రలో అపూర్వం. తాళ్ళపాళెం చిత్రవధ ఎంత సంచలనాన్ని కల్గించిందో, ఈ శిక్షలుకూడా అంత సంచలనాన్నే కల్గించాయి. ఈ కేసులో ఉరిశిక్ష విధింపబడిన జంతా రమణారెడ్డికి, నెల్లూరు వెంకటరెడ్డి హత్యా నేరంలోకూడా ఉరిశిక్ష విధింపబడి, హైకోర్టు అప్పీలులో శిక్షతగ్గించబడింది. వెంకటరెడ్డి హత్యానేరంలో ఉరిశిక్ష విధించబడి తర్వాత హైకోర్టులో తగ్గింపబడిన మరోముద్దాయి పులి శ్రీనివాసులు ఈ కేసులోకూడా జీవితఖైదుకు గురియైనారు. తక్కిన ముద్దాయిలు మొదటితడవ శిక్షపడినవారే.

—తరువ 2 వ పేజీలో

7-5-72 తేది

మా
ప్రథమ వార్షికోత్సవ
సందర్భమున

క్వాలిటీ బార్ & కెఫే
(ట్రంకురోడ్డు — నెల్లూరు.

ఈ క్రింద కనుబరచిన
బీరురకములు - బారుతో
సేవించినవారికిమాత్రమే.

రు. 4

1. గోల్డెన్ యీగల్
2. కింగ్ ఫిషర్
3. ఆర్లెం
4. బైరాన్
5. కాంటినెంటల్
6. గోల్డువాటర్
7. యింపీరియల్
8. మెకిన్స్
9. సన్‌లేగర్
10. సావరిన్
11. వైట్ టైగర్
12. క్రౌన్
13. కంటెస్సా

యీ ప్రత్యేకత 7-5-72 తేది ఒక్కరోజుమాత్రమే.

—ఆర్. రామచంద్రయ్యనాయుడు,
మేనేజింగ్ పార్టనరు.

